GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 264 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 23-2025 | పేజీలు : 3



## మంత్రి ఫరూక్‌కు సీఎం చంద్రబాబు పరామర్శ

**టీ మీడియా, మార్చి 22, హైదరాబాద్ :**
ఏపీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎమ్‌డీ ఫరూక్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరామర్శించారు. హైదరాబాద్‌లో శనివారం సీఎం చంద్రబాబు ఫరూక్ ఇంటికెళ్లారు. ఇటీవల ఫరూక్ సతీమణి షెహనాజ్ అనారోగ్యంతో మృతిచెందారు. ఈ నేపథ్యంలో వారి నివాసానికి వెళ్లి ఫరూక్, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు ఉన్నారు.

# నిధులు ఇవ్వరు...
# మా మాట వినరు..

## డీలిమిటేషన్‌కు వ్యతిరేకం తీర్మానం

- దక్షిణాది రాష్ట్రాలు పోరుబాట చెన్నైలో సమావేశం

**టీ మీడియా, మార్చి 22, చెన్నై:**
దేశ రాజకీయాల్లో కీలక సమావేశానికి చెన్నై వేదిక అయింది. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తూ తమిళనాడు సీఎం స్టాలిన్ ఏర్పాటు చేసిన సమావేశానికి దక్షిణాది రాష్ట్రాల నుంచి పలువురు సీఎంలు, వివిధ పార్టీల ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా.. డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాల నేతలు కూలంకషంగా చర్చించి కీలక తీర్మానం చేశారు. 25 ఏళ్ల వరకు పునర్విభజన చేయకూడదని తీర్మానించారు. అదే సమయంలో డీలిమిటేషన్ వ్యతిరేకంగా నిర్వహించే రెండో సమావేశం తెలంగాణలో ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ ప్రతిపాదించారు. రేవంత్ రెడ్డి ప్రతిపాదనపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు తమిళనాడు సీఎం స్టాలిన్. ఈ సమావేశం తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నాయకత్వంలో జరిగింది. ఇందులో కేరళ ముఖ్యమంత్రి పి. విజయన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఒడిశా ప్రతిపక్ష పార్టీ బిజు జనతాదళ్, ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష పార్టీ వైఎస్ఆర్-కాంగ్రెస్ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ తమ సొంత వాస్తవాలతో డీలిమిటేషన్‌ను వ్యతిరేకించారు. దక్షిణాది రాష్ట్రాల జేఏసీ తీర్మానాలను డీఎంకే ఎంపీ కనిమొళి వెల్లడించారు. డీలిమిటేషన్‌తో నష్టపోయే రాష్ట్రాల నేతలంతా కలిసి కేంద్రంపై పోరాటం చేయనున్నట్లు తెలిపారు. వైసీపీ, టీఎంసీ హాజరుకాకపోవడంపైనా కనిమొళి రియాక్ట్ అయ్యారు. డీలిమిటేషన్ అంశంపై మోదీకి వైసీపీ అధినేత జగన్ లేఖ రాసిన నేపథ్యంలో ఆయన కూడా తమతోనే ఉన్నట్టు భావిస్తున్నామన్నారు. తదుపరి సమావేశంలో వైసీపీ పాల్గొంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక.. టీఎంసీ కూడా కొన్ని కారణాలతో దక్షిణాది నేతల సమావేశానికి హాజరు కాలేకపోయినట్లు ఎంపీ కనిమొళి తెలిపారు. జనాభా నియంత్రణ కోసం కుటుంబ ప్రణాళికలను ఖచ్చితంగా అమలు చేసి విజయం సాధించిన రాష్ట్రాలకు డీలిమిటేషన్ మంచిది కాదని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అన్నారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకం కాదు.. న్యాయమైన డీలిమిటేషన్‌కు అనుకూలంగా ఉన్నామన్నారు. జనాభా ప్రకారం డీలిమిటేషన్ జరిగితే, పార్లమెంటులో మన ప్రాతినిధ్యం తక్కువగా ఉంటుంది. ఇది జరిగితే, కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు పొందడానికి కష్టపడాల్సి ఉంటుంది. రైతులు ప్రభావితమవుతారు. మన సంస్కృతి, అభివృద్ధి ప్రమాదంలో పడుతుంది. మన పౌరులు తమ సొంత దేశంలో అధికారాన్ని కోల్పోతారు. ప్రజాస్వామ్యంలో గళం విప్పలేమని స్టాలిన్ అభిప్రాయపడ్డారు. కేరళ ముఖ్యమంత్రి పి. విజయన్ ఈ అంశంపై బీజేపీ ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. ఎటువంటి సంప్రదింపులు లేకుండా ముందుకు సాగుతోందన్నారు. ఇది సంకుచిత రాజకీయ ప్రయోజనాలతో ప్రేరేపించిన అడుగు అన్నారు. జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే, ఉత్తరాది రాష్ట్రాలకు పార్లమెంటులో సీట్లు అనూహ్యంగా పెరుగుతాయి.



దక్షిణాది రాష్ట్రాల సీట్లు తగ్గుతాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీకి మంచి ప్రభావం ఉన్నందున ఇది వారికి లాభదాయకమైన ఒప్పందం అవుతుందన్నారు విజయన్. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నేడు దేశం పెద్ద సవాలును ఎదుర్కొంటోందన్నారు. డీలిమిటేషన్ ద్వారా దక్షిణాది రాష్ట్రాలపై జరిమానా విధించాలని బీజేపీ కోరుకుంటోందని ధ్వజమెత్తారు. మనది ఒకే దేశం.. దీనిని గౌరవిస్తాము, కానీ జనాభా ఆధారంగా ఈ సరిహద్దు నిర్ణయాన్ని దక్షిణ భారతదేశం అంగీకరించదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇది మనల్ని రాజకీయంగా పరిమితం చేస్తుందని, ఇది మంచి పని కాదన్నారు. నాభా నియంత్రణ, ఆర్థిక పురోగతి చేసినందుకు మనల్ని శిక్షించినట్లే అవుతుందన్నారు. బీజేపీ డీలిమిటేషన్ అమలు చేయకుండా ఆపాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దక్షిణ భారతదేశం ఎల్లప్పుడూ కుటుంబ నియంత్రణ విధానాలను కొనసాగిస్తూ జనాభాను నియంత్రించిందని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అన్నారు. అదే దానిని ప్రగతిశీల ప్రాంతంగా మార్చిందన్నారు. ఎల్లప్పుడూ జాతీయ ప్రయోజనాల కోసం పనిచేశామన్న శివకుమార్.. మన రాష్ట్రాలను డీలిమిటేషన్ ద్వారా వారి సీట్లను తగ్గించడం ద్వారా శిక్షించే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఇది జరగనివ్వమని డీకే శివకుమార్ స్పష్టం చేశారు. బీజేపీ గెలిచిన చోట సీట్లను పెంచాలని కోరుకుంటుందని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఆరోపించారు. ఓటమిని ఎదుర్కొన్న చోట సీట్లను తగ్గించాలని కోరుకుంటుందన్నారు. అలాంటి డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తామని పంజాబ్ ముఖ్యమంత్రి వెల్లడించారు. ఒడిశాకు చెందిన బిజు జనతాదళ్ చీఫ్ నవీన్ పట్నాయక్ మాట్లాడుతూ.. దేశ ప్రయోజనాల కోసం కుటుంబ నియంత్రణ పథకాల ద్వారా జనాభాను నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలకు జనాభా ఆధారంగా డీలిమిటేషన్ అన్యాయం అవుతుందన్నారు. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ అమలు చేయకూడదన్నారు. అన్ని పార్టీలతో చర్చించిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై తదుపరి చర్య తీసుకోవాలని నవీన్ పట్నాయక్ సూచించారు.

### డీలిమిటేషన్ సమస్య ఏమిటి

5 దశాబ్దాలుగా దేశంలో ఎలాంటి నియోజకవర్గాల పునర్విభజన జరగలేదు. ఇది 2026 సంవత్సరం తర్వాత జరుగుతుందని భావిస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో, జనాభా ప్రకారం లోక్‌సభ స్థానాలను పంపిణీ చేస్తారు. అంటే, ఎక్కువ జనాభా ఉన్న రాష్ట్రానికి ఎక్కువ సీట్లు లభిస్తాయి. తక్కువ జనాభా ఉన్న రాష్ట్రానికి తక్కువ సీట్లు లభిస్తాయి. 2011 జనాభా డేటాను పరిశీలిస్తే, ఉత్తర భారత రాష్ట్రాలలో జనాభాలో భారీ పెరుగుదల ఉంది. అయితే దక్షిణ భారత రాష్ట్రాలలో జనాభా నియంత్రణలో ఉంది. అటువంటి పరిస్థితిలో, ఉత్తర భారతదేశంలోని ఉత్తర ప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలలో లోక్‌సభ స్థానాలు భారీగా పెరుగుతాయి. అయితే దక్షిణ భారత రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్ర ల ప్రాతినిధ్యం పార్లమెంటులో తగ్గుతుందని స్పష్టం గా తెలుస్తుంది. ఈ కారణంగానే దక్షిణ భారత రాష్ట్రాలు ఈ అంశంపై కేంద్రంతో ముఖాముఖి తలపడ్డాయి.

### వాళ్లంతా దొంగలముఠానే

ఇదిలావుంటే, డీలిమిటేషన్‌పై డీఎంకే ఏర్పాటు చేసిన సమావేశాన్ని బీజేపీ తప్పుబట్టింది. ఈ భేటీ పెట్టుకున్న వాళ్లంతా దొంగలముఠానే అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. దేశాన్ని ముక్కలు చేసే విధంగా డీఎంకే వ్యవహరిస్తోందని ధర్మపురి అర్వింద్ ఫైర్ అయ్యారు. డీలిమిటేషన్‌పై కేంద్రం ఎలాంటి నిం ర్ణయం తీసుకోలేదని మరో ఎంపీ ఈటల రాజేందర్ కామెంట్ చేశారు.

## రాబోయే రోజులలో అధికారం మనదే

- బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

**టీ మీడియా, మార్చి 22,హైదరాబాద్:**





రాబోయే రోజుల్లో అధికారం మనదే అని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు.. ఎవరితో పొత్తు లేకుండానే స్వంత మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. గోదావరి ఖని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నీటి కోసం చేపట్టిన పాదయాత్ర నేడు ఎర్రవెల్లికి చేరింది.. ఈ సందర్భంగా చందర్, అయనతో పాటు వచ్చిన ఇతర నేతలు ఫామ్ హౌజ్ లో ఉన్న కెసిఆర్ తో బేటి అయ్యారు . ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ నేతలు తెలంగాణ హక్కుల కోసం పోరాడాలని మాజీ సీఎం కేసీఆర్ తెలిపారు. ఆనాడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మెడపై కత్తి పెట్టిన తెలంగాణ కోసం తాను ఎక్కడ వెనకడుగు వేయలేదని గుర్తుచేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమేనని కేసీఆర్ తెలిపారు. తెలంగాణకు ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసిందని విమర్శించారు. ఏపీలో కూటమి లేకుంటే సీఎం చంద్రబాబు గెలిచేవారు కాదని చెప్పారు. బలవంతంగా తెలంగాణను ఆంధ్రాలో కలిపారని మండిపడ్డారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదని చెప్పారు. అందరూ ఒక్కో కేసీఆర్ లా తయారు కావాలని ఉద్ఘాటించారు. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నోటికి వచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని.. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదని ధ్వజమెత్తారు. మేనిఫెస్టోలో పెట్టకపోయిన రైతుబంధు, కల్యాణ లక్ష్మీ పథకాలను ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దేనని కేసీఆర్ ఉద్ఘాటించారు. తాము అధికారంలో ఉన్న పదేళ్లు తెలంగాణలో ఒక్క సమస్య కూడా లేకుండా చూశామని పేర్కొన్నారు.. ఇప్పుడు తెలంగాణాలో అన్ని సమస్యలేనని అన్నారు.. ఇప్పుడు తెలంగాణ సిరిసంపదలు దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని అన్నారు.. తెలంగాణ హక్కుల కోసం పోరాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్ నని అన్నారు.. ఎవరికీ ఏదీ శాశ్వతం కాదని, ఈ నేల ఎవరికీ శాశ్వతం కాదని గుర్తించాలని అన్నారు కెసిఆర్. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక్క హామీని కూడా సరిగా నెరవేర్చలేకపోయిందని కెసిఆర్ విమర్శించారు.. అన్ని వర్గాల ప్రజలు రేవంత్ పాలనలో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలలోకి బలంగా తీసుకెళ్లాలని నేతలను కోరారు. తెలంగాణలో ఈసారి తాము ఎవరితో పొత్తు లేకుండానే ఘన విజయం సాధిస్తామని చెప్పారు. బెల్లం ఉన్న చోటికే ఈగలు వస్తాయన్నారు.

## అమెరికాలోని భారత విద్యార్థులకు విదేశాంగశాఖ హెచ్చరిక!

**టీ మీడియా, మార్చి 22, ఢిల్లీ బ్యూరో:**




అమెరికా ప్రభుత్వాధికారులు జార్జ్‌టౌన్ యూనివర్సిటీలో పోస్ట్‌డాక్టోరల్ విద్యార్థిని అదుపులోకి తీసుకోవడం, కొలంబియాకు చెందిన మరో విద్యార్థినిని అమెరికా నుంచి తనకు తానుగా వెళ్లిపోయేలా చేయడంతో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన చేసింది. అమెరికాలోని భారతీయ విద్యార్థులు అమెరికన్ చట్టాలను పాటించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం స్పష్టం చేసింది. ఈ అంశంపై విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. అమెరికా చర్యలకు గురైన ఇద్దరు భారతీయ విద్యార్థులు సాయం కోసం అమెరికాలోని భారత మిషన్లను సంప్రదించలేదని అన్నారు. వాషింగ్టన్ డీసీలోని జార్జ్‌టౌన్ యూనివర్సిటీలో పోస్ట్‌డాక్టోరల్ విద్యార్థి బదర్ ఖాన్ సూరిని హమాస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్నాడనే అనే ఆరోపణలపై హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం సోమవారం రాత్రి అతన్ని అదుపులోకి తీసుకుంది. అలాగే కొలంబియా యూనివర్సిటీలో రంజని శ్రీనివాసన్ హింస, ఉగ్రవాదాన్ని సమర్థిస్తూ హమాస్‌కు మద్దతు ఇచ్చే కార్యకలాపాలలో పాల్గొన్నారనే ఆరోపణలతో ఆమె వీసా రద్దు చేశారు. ఆమె స్వయంగా కెనడాకు వెళ్లిపోయాలా చర్యలు తీసుకున్నారు. అంశంపై జైస్వాల్ మాట్లాడుతూ.. వీసా, ఇమ్మిగ్రేషన్ విధానంపై నిర్ణయాలు ఆయా దేశాల ప్రత్యేక హక్కు అని, సంబంధిత చట్టాలను పాటించాలని జైస్వాల్ అన్నారు. వీసా, ఇమ్మిగ్రేషన్ విధానం విషయానికి వస్తే, అది ఒక దేశపు సార్వభౌమ విధుల్లో ఉంటుందని, మా దేశానికి విదేశీ పౌరులు వచ్చినప్పుడు ఎలాగైతే భారత చట్టాలని గౌరవించాలని భావిస్తామో, అలాగే భారతీయ పౌరులు విదేశాలలో ఉన్నప్పుడు, వారు స్థానిక చట్టాలను కచ్చితంగా పాటించాలని మేం ఆశిస్తున్నాం అని అన్నారు. బదర్ ఖాన్ సూరిను అదుపులోకి తీసుకోవడంపై జైస్వాల్ స్పందిస్తూ.. అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు మీడియా నివేదికల ద్వారా మాకు తెలిసిందని, ఈ విషయమై అతను కానీ, అమెరికా ప్రభుత్వం కానీ భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించలేదని అన్నారు. అలాగే రంజని కేసు గురించి జైస్వాల్ మాట్లాడుతూ.. ఆమె సహాయం కోసం భారత రాయబార కార్యాలయాన్ని లేదా అమెరికాలోని ఏదైనా కాన్సులేట్‌ను సంప్రదించిన విషయం తమకు తెలియదని అన్నారు. మార్చి 5న విదేశాంగ శాఖ ఆమె వీసాను రద్దు చేసింది. మార్చి 11న రంజని కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ హోమ్ యాప్‌ను ఉపయోగించి అమెరికా విడిచి వెళ్లినట్లు హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తెలిపింది.

## లిఫ్ట్ చట్టం, కాదు చుట్టం

- అమలు కాని తెలంగాణ జీఓ 162
- ఎంఎంసీల విషయంలో నిర్లక్ష్యం
- ప్రమాదం జరిగినా అధికారులు స్పందించరు

**టీ మీడియా, మార్చి 22, ప్రత్యేక ప్రతినిధి:**





ఇటీవల లిఫ్ట్ ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు పోతున్నాయి. ఉన్నత స్థాయి వ్యక్తులు మరణిస్తున్నారు. అయినా అధికారుల్లో స్పందన లేదు, సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించటం కూడా జరగడం లేదు.
భారతదేశంలో లిఫ్ట్ ఏర్పాటు కోసం చట్టం ఉంది. దాని ఆధారంగా తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జీఓ నెంబర్ 162 విడుదలైంది. అయితే, ఆ జీఓ అమలు కావడం లేదు. చట్టం ప్రకారం, లిఫ్ట్ మెయింటెనెన్స్ ఒప్పందాన్ని లైసెన్స్ పొందిన వ్యక్తులతో చేయాలి. దీనిని ఎ ఎం సీ (యాన్యువల్ మైంటనేన్స్ కాంటాక్ట్) అని అంటారు. ఎ ఎం సీ కి కూడా రకాలు ఉన్నాయి. ఈ అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. "ఫీల్ గుడ్" నివేదికలు తయారుచేసి కార్యాలయానికి పరిమితం అవుతున్నారు.

**చట్టం చెపుతున్నది..?**



భారతదేశంలో లిఫ్ట్ నియమాలు, నిబంధనల గురించి ముఖ్యమైన అంశాలుభారతదేశంలో లిఫ్ట్ నియమాలు మరియు నిబంధనల గురించి బాంబే లిఫ్ట్ చట్టం, 1939,యుపి లిఫ్ట్, ఎస్కలేటర్ చట్టం 2024 వంటి నిర్దిష్ట రాష్ట్ర చట్టాలు కొన్నివిషయాలు చెపుతున్నాయి. రాష్ట్రాలను బట్టి స్వల్ప మార్పులు ఉన్న,దేశం అంత ఈ చట్టం అనుబంధ నిబందనాలు ఉన్నాయి.
15 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తున్న భవనాలకు, ఎనిమిది మంది ప్రయాణికులకు వీలు కల్పించే ఫైర్ లిఫ్ట్ (ఆటోమేటిక్ తలుపులు,60 సెకన్లలో పై అంతస్తుకు చేరుకునేంత వేగంతో) అవసరం, ప్రతి రాష్ట్ర అగ్ని నిరోధక చట్టం, నియమాల ప్రకారం ఇతర అవసరాలు ఉన్నాయి. 30 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తు ఉన్న భవనాలకు(అస్పత్రులు,కార్పొరేట్ కంపెలు) స్ట్రెచర్ లిఫ్ట్ అవసరం ఉందని ఎన్ బీ సీ 2016 హైలైట్ చేస్తుంది. ఈ అవసరాలు రాష్ట్రాల వారీగా మారుతూ ఉంటాయి కాబట్టి, నిర్దిష్ట సందర్భాలలో సాంకేతిక నిపుణుడిని సంప్రదించమని సిఫార్సుచేయబడింది. ప్రతి లిఫ్ట్ నిర్వాహకులు ఏడాది పాటు అవసరం అయిన మెయింట్ నేన్స్ కోసం జాతీయ స్టాండర్డ్స్ కలిగిన నిపుణుల తో ఓ ప్పందం చేసుకోవాలి. అందుకు లిఫ్ట్ సా మర్థ్యం ను బట్టీ రు 25 వేలు నుండి ఏడాదికి ఖర్చు వస్తుంది.

**10 రాష్ట్రాల లో లైసెన్సిగ్ విధానం**

విధానంప్రస్తుతం మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, అస్సాం, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, ఢిల్లీతో సహా 10 భారతీయ రాష్ట్రాల్లో లిఫ్ట్ లైసెన్సులు అవసరం .ఇప్పటికే ఉన్న భవనాలకు లైసెన్సులు పొందేందుకు కూడా ఈ చట్టం మార్గదర్శకాలను కలిగి ఉంది.
ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ ఎలక్ట్రికల్

మిగతా 3లో..

## రోడ్డు అంటే ఇలా ఉండాలని చూపిస్తాం

- బీఆర్ఎస్‌కు మంత్రి కోమటిరెడ్డి సవాల్

**టీ మీడియా, మార్చి 22,హైదరాబాద్:**





బీఆర్ఎస్ హయాంలో మాజీ ఆర్అండ్‌బీ శాఖ మంత్రి చేసిన ఘన కార్యం తమకు తెలుసునని ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఉదయం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ వ్యాప్తంగా 29 వేల కిలో మీటర్ల రోడ్లు ఉన్నాయని, పదేళ్లలో ఆరు వేల కిలోమీటర్లు రోడ్లు వేశారని తెలిపారు. పదేళ్లలో రూ. 3900 కోట్లు ఆర్ అండ్ బీకి కేటాయించిగా నాలుగు వేల కోట్లు లోన్స్ తీసుకున్నారని అని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, ప్రశాంత్ రెడ్డి వస్తే చూపిస్తామన్నారు. హరీశ్‌రావు మాట్లాడుతుంటే బాధ వేస్తోందన్నారు.

**మట్టి.. బీటీ లేకుండా కొత్త రోడ్లు నిర్మాణం**

మట్టి, బీటీ, లేకుండా కొత్త రోడ్ల నిర్మాణం ఉంటుందని, వచ్చే డిసెంబర్ నాటికి రోడ్లు అంటే ఇలా ఉండాలని ప్రజలకు అర్థం అయ్యేలా నిర్మిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు వేస్తే 50శాతం తెలంగాణ కవర్ అవుతుంది. తాము పనిచేస్తామని, బీఆర్ఎస్ నేతల్లాగా మాట్లాడలేమని అన్నారు. పీవీ నరసింహారావు పై ఓవర్, ఔటర్ రింగ్ రోడ్డు వేసింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఉద్యోగాలు ఇచ్చాం అంటే తాము రెడీ చేశామంటున్నారు. మరి అంతా రెడీ చేసి సర్టిఫికెట్ లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.

**బంగారు తెలంగాణ అంటూ నాశనం చేశారు**

బంగారు తెలంగాణ అని అంతా నాశనం చేశారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. పీపీపీ మోడల్ లో రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు లేవు, హ్యామ్ అనేది ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మాణం చేసి 100 శాతం నిధులు ప్రభుత్వమే చెల్లించే మోడల్ అని వివరించారు. 2008 లోరాజీవ్ రహదారి (శామీర్ పేట్-రామగుండం), మరియు నార్కట్ పల్లి-అద్దంకి, మేదరమెట్ల రోడ్డును పీపీపీ మోడల్ లో

మిగతా 3లో..

## నేను ఉపాధి కూలికెళ్తా

**ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

**టీ మీడియా, మార్చి 22,**



**కర్నూలు:**
జిల్లాలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటించారు. ఓర్వకల్లు మండలం పూడిచర్లలో ఆయన పంట కుంట నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1.55 లక్షల పంట కుంటల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని పవన్ తెలిపారు. ప్రతి ఒక్కదానికి ఇన్‌లెట్, అవుట్‌లెట్ ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. రైతులు సేద్యంతో పాటు వాటి

మిగతా 3లో..

## మనీ గేమింగ్ సైట్స్‌పై కేంద్రం కొరడా

- 357 వెబ్‌సైట్స్ బ్లాక్
- బెట్టింగ్ యాప్‌లపైనా నిఘా

3లో..

## అకాల వర్షం అపారనష్టం

- ఇక ప్రభుత్వమే దిక్కంటున్న రైతన్న

2లో..

# మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ఘటన

- సీనియర్ ఇంజినీర్లపై క్రిమినల్ కేసులు
- 30 మంది పై శాఖాపరమైన చర్యలకు సిఫార్సు

**టీ మీడియా, మార్చి 22, హైదరాబాద్ బ్యూరో :**

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగి, పియర్లు దెబ్బతిన్న ఘటనలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ చేపట్టింది. తొలుత మేడిగడ్డపై విచారణ చేసి ప్రాథమిక నివేదిక సమర్పించింది. అనంతరం మేడిగడ్డతో పాటు అన్నారం, సుందిళ్ల సీపేజీపైనా విచారణ జరిపి తుది నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి ఆ నివేదిక నీటి పారుదల శాఖకు రావడంతో తదుపరి కార్యాచరణపై శుక్రవారం అధికారులు చర్చించారు. మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యానికి కారణాలపై వివరంగా నివేదించిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏకంగా 17 మంది సీనియర్ ఇంజినీర్లపై క్రిమినల్ కేసులకు సిఫార్సు చేసింది. అందులో అంతా మేడిగడ్డతో సంబంధం ఉన్నవారేనని తెలిసింది. నిర్మాణంతో పాటు డిజైన్లు, క్వాలిటీ కంట్రోల్, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ తదితర విభాగాల్లో పని చేసిన ఇంజినీర్లు ఉన్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. క్రిమినల్ కేసుకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఫార్సు చేసిన వారిలో కాళేశ్వరం మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లుతో పాటు




గతంలో ఎస్?ఈగా పని చేసిన రమణా రెడ్డి, ప్రస్తుత ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తిరుపతి రావు తదితరులున్నట్లు సమాచారం.

**లేఖ రాసినా పట్టించుకోలేదు**

నిర్మాణ సమయంలో నాణ్యత తనిఖీ విభాగం, నిర్వహణ సమయంలో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగం ఇంజినీర్లు వైఫల్యం చెందినట్లుగా నిర్ధారించి, వారిపైనా కేసులకు సిఫార్సు చేసినట్లు సమాచారం. మాజీ ఈఎన్సీ మురళీధర్, ప్రస్తుత చీఫ్ ఇంజినీర్ సుధాకర్ రెడ్డి తదితరులపైనా చర్యలకు సిఫార్సు చేసినట్లు తెలుస్తున్నా, శాఖాపరమైన చర్యలా, క్రిమినల్ చర్యలా అన్నది తెలియాల్సి ఉంది. మేడిగడ్డ బ్యారేజీ నిర్వహణలో మరమ్మతులు చేయాలని ఇంజినీర్లు లేఖ రాసినా పట్టించుకోలేదని, డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్‌లో ఉండి చర్యలు తీసుకోలేదని నిర్మాణ సంస్థపైనా చర్యకు సిఫార్సు చేసినట్లు తెలుస్తున్నా, ఏం చర్యకు సిఫార్సు చేశారన్నది వెల్లడి కావాల్సి ఉంది.

**30 మందిలో డీఈఈ, ఏఈఈలు**

శాఖాపరమైన చర్యలకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఫార్సు చేసిన 30 మందిలో వివిధ విభాగాలకు చెందిన డీఈఈ, ఏఈఈలు ఉన్నట్లు తెలిసింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నివేదికలో ఉన్న ఇంజినీర్లను పదోన్నతులకు పరిశీలనకు తీసుకోవాలా లేదా అన్నదానిపై నీటి పారుదల శాఖ తర్జన భర్జన పడుతోంది. ఇటీవల చీఫ్ ఇంజినీర్ల నుంచి ఇంజినీర్ ఇన్ చీఫ్‌లకు పదోన్నతులపై డీపీసీ సమావేశమై తొమ్మిది మంది పేర్లు సిఫార్సు చేసింది. ఇందులో గతంలో కాళేశ్వరం మొదటి లింకులో ఎస్ఈగా పని చేసి, ప్రస్తుతం రామగుండం చీఫ్ ఇంజినీర్‌గా ఉన్న సుధాకర్ రెడ్డి ఉన్నారు. అలాగే ఎస్ఈల నుంచి సీఈలకు పదోన్నతులు కల్పించేందుకు డీపీసీ సమావేశం జరగాల్సి ఉన్నా వాయిదా పడింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నివేదిక నేపథ్యంలో ఏం చేయాలో నిర్ణయం తీసుకొన్న తర్వాతే డీపీసీ నిర్వహించే అవకాశం ఉంది.

# అకాల వర్షం అపారనష్టం

- ఇక ప్రభుత్వమే దిక్కంటున్న రైతన్న

**టీ మీడియా, మార్చి 22, హైదరాబాద్ బ్యూరో :**



ఆరుగాలం కష్టపడి పండించిన పంట మరికొద్ది రోజుల్లో తమ చేతికొస్తుందని ఆ రైతులు భావించారు. కానీ ఆ అన్నదాతల ఆనందం ఎంతో కాలం నిలవలేదు. అకాల వర్షం వారి పాలిట శాపంగా పరిణమించింది. ఆ రైతన్నలకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. వివరాల్లోకి వెళితే ఉమ్మడి మెదక్? జిల్లా వ్యాప్తంగా అకాల వర్షం కారణంగా పంట నేలకొరిగింది. చేతికొస్తుందనుకున్న పంటలు నేలకొరిగాయి : జిల్లాలోని జహీరాబాద్ పరిధిలో కోహీర్, సింగీతం, రాయిపల్లి, రాయికోడ్ గ్రామాల్లో టమాటా, వంగ, బీట్?రూట్, క్యాలీఫ్లవర్ వంటి పంటలకు నష్టం వాటిల్లినట్లుగా రైతులు చెబుతున్నారు. మరికొన్ని రోజుల్లో జొన్న పంట చేతికొచ్చేదని, ఇప్పుడీ అకాల వర్షంతో సర్వం నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే తమని ఆదుకుని నష్టపోయిన పంటకు పరిహారం చెల్లించాలని వేడుకుంటున్నారు. నేను రెండు ఎకరాల భూమిలో పంట వేశాను. 30 వేల పెట్టుబడి పెట్టాను. గాలివాన ఒక్కసారిగా వచ్చే సరికి పంట మొత్తం నేలకొరిగింది. వాలిపోయిన పంటను పైకి తీసి కడతామన్నా కూడా అవకాశం లేకుండా పోయింది. పంటను ఎలుకలు తినేస్తున్నాయి.


ప్రభుత్వం మాపై దయవుంచి సాయమందించాలని కోరుతున్నాం (– బాధిత రైతు)

ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలి

మరో రైతు మాట్లాడుతూ 20 రోజుల్లో పంట చేతికొస్తుందనుకుంటే అకాల గాలివాన వల్ల మొత్తం నేలకొరిగి పంటంతా నాశనమైందన్నారు. మూడు నెలల ముందు నుంచి పంటను ఎలుకలు, పందుల నుంచి కాపాడుకుంటూ వచ్చామని తీరా చేతికి వస్తుందనేలోపు ఇలా జరుగుతుందనుకోలేదని అన్నదాతలు వివరించారు. తమకు ఏమీ ప్రభుత్వ జీతాలు లేవని తమ కష్టాన్నే నమ్ముకున్నామని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. నోటి వద్దకు వచ్చిన పంట పోయిందని రైతన్నలు వాపోయారు. తమ బదుకుదెరువంతా దానిమీదేనని ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాలు, ట్రాక్టర్ల కిరాయిలు పెట్టి చివరకు నష్టపోయామని వివరించారు. తమ ఆవేదనను అర్థం చేసుకుని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# నీటి పొదుపు పై విద్యార్థులకు అవగాహన

**టీ మీడియా, మార్చి 22, వనపర్తి బ్యూరో :**




ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శ్రీరంగాపురం మండల పరిధిలోని తాటి పాముల గ్రామంలో యూపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయ బృందం నీటి ఆవశ్యకతను వివరిస్తూ బ్లాక్ బోర్డ్ పై చిత్రం వేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రతి నీటి బోట్టును పదిలంగా వాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇంటి దగ్గర గానీ ఎక్కడైనా గాని నీటిని వృధా చేయకుండా చూసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి, శ్రీనివాసులు మాట్లాడుతూ నీరు అనేది చాలా అత్యంత విలువైనదని, సమస్త జీవరాశికి నీరు అవసరమన్నారు. నీటిని వృధా చేస్తే భవిష్యత్తులో నీరు అందక ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య, ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి, శ్రీనివాసులు, అరుణ విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి 10 కోట్ల నిధులు

- మంత్రికి మాజీ ఎమ్మెల్యే వినతి

**టీ మీడియా, మార్చి 22, మేడ్చల్:**



కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో చాలా కాలనీలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీస్,సిసి రోడ్ల సమస్యలతో సతమతమౌతున్న సందర్భంలో కొంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారి దృష్టికి తీసుకువచ్చారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుని మర్యాదపూర్వకంగా కలిసి కొంపల్లి మున్సిపాలిటీలో పియంఆర్ ఎంక్లేవ్ నుండి పామ్ మీడోస్ వరకు మరియు శాంతినగర్ కాలనీ వయ ఆపర్ణ పామ్ గ్రోవ్ సెప్టిక్ ట్యాంక్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మైకసా స్టేర్లింగ్ రోడ్ నుండి అవని గార్డెన్స్ రోడ్ వరకు మరియు నోములస్ నిర్వన నుండి ఆపర్ణ పామ్ డ్రైనేజీ లైన్, జయాభేరి కాలనీలో ఓల్డ్ గోడౌన్ రోడ్ నుండి సెంట్రల్ పార్క్ వరకు డ్రైనేజీ లైన్ సిసి రోడ్లు, ఊరచెరువు సుందరికరణ అభివృద్ధి పనుల కోసం 10 కోట్ల రూపాయల నిధులు వెంటనే మంజూరు చెయ్యాలని కోరారు. అతిత్వరగా మంత్రిగారు స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రిగారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# బెట్టింగ్ వారిపైచర్యలు తీసుకోవాలి

- యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ , టీజీవీపీ

**టీ మీడియా, మార్చి 22, వనపర్తి బ్యూరో :**

యువతను బెట్టింగ్ కి ఆకర్షితులను చేస్తూ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ టీజీవీపీ విద్యార్థి నాయకులు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా విద్యార్థుల నాయకులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో జిల్లాలో యువత పెద్ద ఎత్తున ఆన్లైన్, ఆఫ్లైన్ బెట్టింగ్ కి ఆకర్షితమవుతున్నారు. ఈ బెట్టింగ్ కారణంగా యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. చదువును నిర్లక్ష్యం చేయడం అప్పుల్లో కూరుకుపోవడం కుటుంబాలపై భారం వేయడం వంటి అనేక కాబట్టి ఈ బెట్టింగ్ను నియంత్రించేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని మేము కోరుకుంటున్నాము. పోలీసు విభాగం ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బెట్టింగ్ నిర్వాహకులపై కఠిన చర్యలుటే యువతను రక్షించ వచ్చని అన్నారు. దయచేస వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు దివాకర్ యాదవ్ ,మహేష్, అశోక్, చింటూ, ఎన్ఎస్యుఐ నాయకులు జిల్లా అధ్యక్షుడు రోహిత్ , తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షుడు వంశీ యాదవ్, నగర అధ్యక్షుడు శివ తదితరులు పాల్గొన్నారు



# ప్లాస్టిక్ వాడే వారిపై పెనాల్టీ

- మున్సిపల్ కమిషనర్

**టీ మీడియా, మార్చి 22, మేడ్చల్:**

మున్సిపల్ కమీషనర్ ఎన్. వేంకటేశ్వర్ నాయక్ , సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ లో బాగంగా కిరాణాషాపులు హోటల్స్, రెస్టారెంట్లు లలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ (120 మైక్రోన్) కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ ను వాడవద్దని వివరించినారు, అదేవిధంగా స్పెషల్ టీంలను ఏర్పాటు చేసారు, ముఖ్యంగా సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడే, కిరాణా షాపులు, హోటల్స్ , చికెన్ మటన్ దుకాణాలపై రైడ్ చేసి సింగల్ యూస్ ప్లాస్టిక్ అమ్మేవారికి పెనాల్టీ విధించడం జరుగుతుంది, శనివారం మున్సిపల్ పరిధిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడే వారికీ పెనాలిటి విధించినారు, అదేవిధంగా ప్లాస్టిక్ బదులు అందరూ జూటు బ్యాగులు చేతి కర్ర సంచులు వాడాలని సూచించినారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ బి లక్ష్మయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ కే అంజయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మ్యాంగో మార్కెట్ వెలవెల

- మార్కెట్‌కు చేరని సరకు

**టీ మీడియా, మార్చి 22, ఎన్టీఆర్ :**



సరైన పంట దిగుబడి లేక ఎన్టీఆర్ జిల్లా నున్నలోని మామిడి హోల్‌సేల్ మార్కెట్ వెలవెలబోతోంది. సరకు లేక దుకాణాలు తెరుచుకోవడంలేదు. ఆసియాలోనే పెద్ద మార్కెట్‌గా ప్రసిద్ధి గాంచిన నున్న ఇప్పుడు బోసిపోయి కనిపిస్తోంది. జనవరి నుంచే పంట దిగుబడి రావాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకూ సరకు మార్కెట్‌కు చేరుకోకపోవడం గమనార్హం.

**వెలవెలబోతోన్న నున్నమార్కెట్**

విజయవాడ శివారు నున్న మ్యాంగో మార్కెట్ మామిడి ఉత్పత్తులకు పెట్టింది పేరు. చాలాకాలం ఓ వెలుగు వెలిగిన ఈ మార్కెట్ క్రమంగా తన ప్రాభవాన్ని కోల్పోతుంది. ఇక్కడి నుంచి రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, దిల్లీ తదితర రాష్ట్రాలకు పెద్దఎత్తున మామిడి ఎగుమతులు జరిగేవి. నూజివీడు, మైలవరం, రెడ్డిగూడెం, విస్సన్నపేట మండలాల నుంచి ఇక్కడికి మామిడిని తీసుకొచ్చేవారు. ప్రత్యేకించి బంగినపల్లి, తోతాపురి రకాల మామిడి ఎగుమతులకు ఈ ప్రాంతం పెట్టింది పేరు. అయితే ఈ ఏడాది మార్చి మూడో వారం గడుస్తున్నప్పటికీ మార్కెట్‌లో మామిడి కనిపించడం లేదు.

**స్థానిక మార్కెట్ల ప్రభావం:** మామిడి పంటకు ప్రసిద్ధి చెందిన నూజివీడు ప్రాంతంలో ఈదర, శోభనాపురం, గణపవరం, మైలవరం, రెడ్డిగూడెం, విస్సన్నపేట ప్రాంతాల్లో వెలిసిన స్థానిక మార్కెట్లు నున్న మార్కెట్ పై ప్రభావాన్ని చూపుతున్నాయి. రైతులు 30 నుంచి 40 కిలోమీటర్ల దూరంలోని నున్న మార్కెట్‌కు తీసుకురాకుండా స్థానికంగా అమ్మేసుకుంటున్నారు. కూలీల కోత ఖర్చు, రవాణా ఖర్చు పెరగడంతో మామిడి రైతులు నున్న మామిడి మార్కెట్‌కు సరకును తీసుకురావడానికి వెనుకడుగు వేస్తున్నారు. ఒకప్పుడు ఓ వెలుగు వెలిగి ప్రాభవం కోల్పోతున్న నున్న మామిడి హోల్ సేల్ మార్కెట్?ను ప్రభుత్వం పరిరక్షించాలని స్థానికులు, మామిడి రైతులు కోరుతున్నారు. మార్కెట్‌కు వచ్చే మామిడి రైతుల కోసం కనీస సదుపాయాలు సైతం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు అధికారులను వేడుకుంటున్నారు.



# నివాళులు అర్పించిన వజ్రాల రమేష్

**టీ మీడియా, మార్చి 22, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలో , బండారు నగర్ కి చెందిన ఎన్. బాల బ్రహ్మాచారి రిటైర్డ్ ప్రధానో ఉపాధ్యాయులు హార్ట్ ఎటాక్ తో శుక్రవారం రాత్రి సమయంలో మరణించడం జరిగింది. ఈ సమాచారం తెలుసుకున్న 24 వ వార్డు ప్రజా సేవకుడు వజ్రాల రమేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో తోట బాలరాజు,ట్రైలర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ గవర్నర్ కలిసిన బీఆర్ఎస్ నేతలు

**టీ మీడియా, మార్చి22, మేడ్చల్:**

మాజీ గవర్నర్ నరసింహన్ దంపతులను చెన్నై లోని వారి నివాసంలో కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు,మాజీ ఎంపీ వినోద్ కుమార్.యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి విగ్రహాన్ని నరసింహన్ దంపతులకు బహుకరించిన కేటీఆర్.



# ఐటీ టవర్ నిర్మాణం స్థలాన్ని సందర్శించిన కలెక్టర్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్

**టీ మీడియా, మార్చి 22, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లాలో ఐటీ టవర్ నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలానికి సంబంధించి సర్వే చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని నాగవరం శివారులో ఐటీ టవర్ నిర్మాణం కోసం ఇంత వరకు ప్రతిపాదించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రవణ్ కుమార్ తో కలిసి సందర్శించారు. సంబంధిత స్థలం ఐటీ టవర్ నిర్మాణానికి అన్ని విధాలుగా అనువైన దేనా కాదా అనే విషయంపై పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఐటీ టవర్ నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలానికి సంబంధించి మరోసారి సర్వే చేసి నివేదిక సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, సర్వే అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.




# పరీక్ష రాసేందుకు వెళ్లి ప్రాణాలు విడిచిన విద్యార్థి

**టీ మీడియా, మార్చి 22, హైదరాబాద్ :**

నగరంలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. టెన్త్ క్లాస్ ఎగ్జామ్ రాసి ఇంటికి వెళ్తున్న విద్యార్థిని బస్సు చక్రాల కింద పడి స్పాట్‌లోనే దుర్మరణం పాలైంది. గచ్చిబౌలి ఫ్లైఓవర్ మీద ఈ ఘటన జరిగింది. తెలంగాణలో మార్చి 21వ తేదీ నుంచి టెన్త్ ఎగ్జామ్స్ మొదలయ్యాయి. మార్చి 22, శనివారం సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష షెడ్యూల్ ఉంది. టి ఎన్ జి ఓకాలనీలో నివాసం ఉంటున్న ప్రభాతి ఛత్రియ అనే పదో తరగతి విద్యార్థిని ఎగ్జామ్ ముగిసిన అనంతరం.. తన అన్న సుమన్ ఛత్రియతో కలిసి బైక్ ఇంటికి బయలుదేరింది. గచ్చిబౌలి నుంచి లింగపల్లి వైపు వెళుండగా.. ఫ్లై ఓవర్ పై ప్రమాదవశాత్తు ఆర్టీసీ డబుల్ డెక్కర్ బస్ కింద పడిపోయారు. ఆ సమయంలో ప్రభాతి ఛత్రియ మీది నుంచి ఆర్టీసీ డబుల్ డెక్కర్ బస్సు వెళ్లింది. దీంతో విద్యార్థిని ప్రభాతి అక్కడికక్కడే తుదిశ్వాస విడిచింది. కాగా.. విద్యార్థిని సోదరుడు సుమన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. విద్యార్థిని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించిన పోలీసులు, గాయపడ్డ సుమన్‌ను సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో అక్కడ భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు. గాయపడిన సుమన్ ఛత్రియ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కళ్ల ముందే కూతురు మరణాన్ని తట్టుకోలేక కుటుంబ సభ్యుల తీవ్రంగా రోదిస్తున్నారు. ప్రభాతి ఛత్రియ డెడ్ బాడీని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు రాయదుర్గం పోలీసులు. ఈ ప్రమాదానికి గల కారణాలు పూర్తిగా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు పోలీసులు.

# విద్యార్థులకు సైన్స్ పై అవగాహన

- ప్రిన్సిపల్ అబ్దుల్ ముబీన్

**టీ మీడియా, మార్చి 22, వనపర్తి బ్యూరో :**




వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ విద్యార్థులు ప్రిన్సిపల్ అబ్దుల్ ముబీన్, ప్లానెటరీ సొ సైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్ రావు నారాయణపేట జిల్లా కేంద్రంలోని ముదుమూరు గ్రామంలో ఉన్న చారిత్రాత్మకమైన నిలువురాళ్ళను సందర్శించారు, ఈ కార్యక్రమంలో ప్లానిటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్ రావు మాట్లాడుతూ మన పూర్వీకులకు కొన్నివేల సంవత్సరాల క్రితమే విజ్ఞాన శాస్త్రంపై అవగాహన కలిగి ఉన్నారని అందులో భాగంగానే ఇక్కడ నిలువు రాళ్ళను ప్రతిష్టించారని అన్నారు. ఈ నిలువురాళ్ల ఆధారంగా కాలాన్ని, సమయాన్ని, ఋతువులను గుర్తించే వారని, అలాగే ఆకాశంలో నక్షత్రాలను పోలిన సప్తర్షి మండలాన్ని ఇక్కడి రాళ్లపై చెక్కారని తెలిపారు, త్వరలోనే ఈ నిలువు రాళ్లకు ప్రపంచ వారసత్వ గుర్తింపు దక్కుతుందని అన్నారు. పాఠశాల విద్యార్థులకు వీటిపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టేమని మాట్లాడారు. అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ కు చేరుకొని విద్యార్థులకు సైన్స్ పై అవగాహన కల్పించారు. సోలార్ సిస్టం (సౌర కుటుంబం), అంతరిక్ష కేంద్రం, స్పేస్ లో ఆస్ట్రోనాట్ల జీవన విధానం, ఇటీవల సునీత విలియమ్స్ చేపట్టిన అంతరిక్ష యానం గురించి మాట్లాడారు, విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అబ్దుల్ ముబీన్ ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

- కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 22, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన బాధితులకు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ల సీఎం సహాయనిధి నుండి ( సీఎంఆర్ఎఫ్ ) ని మంజూరి చేయించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి బాచుపల్లి , కొంపల్లి మున్సిపాలిటీ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, 132, 131, 128, 127 డివిజన్ల లోని చెందిన వాసులు వెంకటేష్ గౌడ్ , ఆవుల సత్తి రెడ్డి, అనిరుద్ లాల్, ఆవుల శోభ, శారదా, గోపాల రావు,ఊరడి రాములు, అన్నపూర్ణ, కులకర్ణి ప్రవీణ గార్లకు రూ. 60,000/- మరియు రుషి రాజ్ గారికి రూ. 39,000/- సీఎంఆర్ఎఫ్ –మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ వీరేందర్ రెడ్డి, బేకు శ్రీనివాస్, కందాడి సుదర్శన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, ప్రసన్న కుమార్, జెస్సి పాల్, రాజి రెడ్డి, టేకుల ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్, గోపాల్ రావు, కాయుమ్ పషా, తిరుపతి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై వాడీవేడి చర్చ

- రూ.8,029 కోట్లకుపైగా విడుదల : మంత్రి సీతక్క



**టీ మీడియా, మార్చి 22, హైదరాబాద్, :**
తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఎనిమిదో రోజు శనివారం ఉదయం ప్రారంభమయ్యాయి. ప్రధానంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ పై వాడీవేడీ చర్చ జరిగింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.8,029 కోట్లకుపైగా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు రూ.5,520.60 కోట్ల బకాయి ఉందని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.4,341 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టిందన్నారు. దీంతో విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను దశల వారీగా తీరుస్తున్నామని స్పష్టం చేశారు. కాలేజీల యాజమాన్యం పిల్లల సర్టిఫికెట్స్ ఇవ్వడం ఆపొద్దని కోరారు. యాజమాన్యాలకు భరోసా కల్పిస్తామని, ఇప్పటికే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క యాజమాన్యాలతో మాట్లాడారని చెప్పారు. ప్రస్తుతం పంట రుణమాఫీ పథకం లాంటి వాటికి నిధులు విడుదల చేయడంతో మిగతా శాఖలపై కొద్దిగా భారం పడుతోందని చెప్పారు. దాదాపు రూ.1,200 కోట్లకు టోకెన్స్ కూడా రైజ్ చేసినట్లు తెలిపారు. బిల్స్ అనేవి కంటిన్యూ ప్రాసెస్ అని, దశల వారీగా బకాయిలు చెల్లిస్తామని స్పష్టం చేశారు.

**అప్పటి కాంగ్రెస్ రూ.రెండు వేల కోట్లు బకాయిలు**
బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చిన సమయంలోనూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2వేల కోట్లు బకాయిలు పెట్టి పోయిందని కౌంటర్ ఇచ్చారు. వాటిని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాము చెల్లించామని గుర్తుచేశారు. పెద్ద నోట్ల రద్దు, కరోనా వంటి వాటి వల్ల ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొన్నామని చెప్పారు. అయినప్పటికీ ప్రతి సంవత్సరం రూ.2వేల కోట్లకు తగ్గకుండా తొమ్మిదిన్నర ఏళ్లలో రూ.20వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేసినట్లు వివరించారు.

**విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు : కూనంనేని**
సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వారికి సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీల చుట్టూ తిప్పుకుంటున్నారని తెలిపారు. బకాయిల వల్ల కొన్ని చిన్న కాలేజీలు నడపడం కష్టంగా ఉందని, పలు కాలేజీలు మూతబడ్డాయని చెప్పారు. వెంటనే బకాయిలు క్లియర్ చేయాలని కోరారు.

**బకాయిలు క్లియర్ చేయాలి : రాజేశ్వర్ రెడ్డి**
బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు అద్దె, కరెంట్ బిల్లులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. గ్రీన్ చానల్ ఏర్పాటు చేసి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు క్లియర్ చేయాలని కోరారు.

**ఈ ఏడాదే మొత్తం క్లియర్ చేయాలి: పాల్వాయి**
బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు మాట్లాడుతూ.. ఈ ఏడాదే మొత్తం బకాయిలు క్లియర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అరకొర నిధులు కేటాయించడం సరికాదని, బకాయిలు ఇంకా పేరుకుపోయే ప్రమాదం ఉందని సూచించారు.

# మనీ గేమింగ్ సైట్స్‌పై కేంద్రం కొరడా

- 357 వెబ్‌సైట్స్ బ్లాక్
- బెట్టింగ్ యాప్‌లపైనా నిఘా

**టీ మీడియా, మార్చి 22, ఢిల్లీ బ్యూరో:**
అక్రమ మనీ గేమింగ్ వెబ్‌సైట్‌లపై డీజీజీఐ కొరడా- అక్రమంగా నిర్వహిస్తున్న 357 వెబ్‌సైట్‌లను బ్లాక్ చేసిన డీజీజీఐ- : ఐపీఎల్ ప్రారంభానికి ముందు ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా ఝుళిపించింది. అక్రమంగా నిర్వహిస్తోన్న 357 వెబ్‌సైట్లను ఆర్థిక శాఖ పరిధిలోని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్‌టీ ఇంటెలిజెన్స్(డీజీజీఐ) బ్లాక్ చేసింది. ఆ గేమింగ్ సంస్థలకు చెందిన 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసి, రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసింది. ఐటీ చట్టం కింద వాటిపై చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. అలాగే, మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల పట్ల అప్రమత్తం ఉండాలని, వాటిని ఎవరూ ఉపయోగించవద్దని డీజీజీఐ హెచ్చరించింది.సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాలను దాచిపెడుతూ జీఎస్?టీ ఎగవేతలకు పాల్పడుతోన్న చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై చర్యలు తీసుకున్నాం. ఐటీశాఖ సమన్వయంతో 357 వెబ్‌సైట్‌లను బ్లాక్ చేశాం. వీటితో పాటు బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతోన్న సుమారు 700 సంస్థలపై నిఘా ఉంచాం' అని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.దేశం వెలుపల ఈ తరహా సంస్థలు నడుపుతోన్న పలువురు భారతీయులపై డీజీజీఐ మరో ఆపరేషన్ చేపట్టింది. వారికి చెందిన 166 ఖాతాలను బ్లాక్ చేసింది. అలాగే ముగ్గురిని అదుపులోకి తీసుకుంది. 'సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీలు, క్రికెటర్లు ఈ సంస్థల ప్రచారంలో పాల్గొంటున్నారని గుర్తించాం. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, వాటికి దూరంగా ఉండాలి. ఆ ప్లాట్‌ఫామ్‌లు వ్యక్తుల ఆర్థిక భద్రతను దెబ్బతీయవచ్చు. దేశ భద్రతను దెబ్బతీసే కార్యకలాపాలకు అవి పరోక్షంగా మద్దతు ఇచ్చే అవకాశాలున్నాయి' అని ఆర్థిక శాఖ హెచ్చరించింది.






# మెడికల్ కాలేజ్ పనులను ప్రారంభించాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, మార్చి 22,మేడ్చల్:**
తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శనివారం జరిగిన చర్చలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీ నిర్మాణ పనులపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ కోసం 20 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందని, దానికి సంబంధించి హెచ్ఎండిఏ పరిధిలో ఉండగా ఇప్పటికే జీవో కూడా విడుదల చేయడం జరిగిందని, కాబట్టి ప్రభుత్వం వెంటనే కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీ పనులను చేపట్టాలి.



# జైలు నుంచి పోసాని విడుదల

**టీ మీడియా, మార్చి 22,గుంటూరు:**
నటుడు పోసాని కృష్ణమురళి బెయిల్‌పై గుంటూరు జైలు నుంచి విడుదలయ్యారు. జైలు నుంచి బయటకు వచ్చిన సమయంలో ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. గత నెల 26న పోసాని కృష్ణ మురళి అరెస్ట్ అయ్యారు. ఆయనకు శుక్రవారమే బెయిల్ లభించింది. అయితే బెయిల్ పత్రాలు సమర్పించడం ఆలస్యం అవ్వడంతో.. శనివారం విడుదలయ్యారు..ఇక.. ఫిబ్రవరి 26న ఏపీలోని ఓబులవారిపల్లె పోలీసులు.. పోసానిని హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు. చంద్రబాబు, పవన్, లోకేశ్‌లపై అనుచిత వ్యాఖ్యలు, మార్ఫింగ్ కేసుకు సంబంధించి అరెస్టు చేసిన పోలీసులు.. రాజంపేట కోర్టులో హాజరు పరిచారు. కోర్టు రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు. ఆ తర్వాత.. ఏపీలోని పలు జిల్లాల్లోని పోలీస్ స్టేషన్లలోనూ 16 కేసులు నమోదు కావడంతో %లు% వారెంట్‌పై ఆయా కోర్టుల్లో హాజరుపరిచారు పోలీసులు. ఈ క్రమంలో.. రాజంపేట, నరసరావుపేట కేసులతోపాటు ఇటీవల నమోదైన కేసుల్లోనూ బెయిల్ వచ్చినా.. కొద్దిరోజుల క్రితం %జ×ణ% పోలీసులు కూడా అదుపులోకి తీసుకుని విచారించడంతో పోసాని విడుదలకు బ్రేక్ పడింది. అయితే.. శుక్రవారం అన్ని కేసుల్లోనూ పోసాని కృష్ణమురళీకి హైకోర్టు బెయిల్ ఇవ్వడంతో గుంటూరు జైలు నుంచి రిలీజ్ అయ్యారు.

# కొత్త అధ్యక్షుడు రబ్బర్ స్టాంపేలు

- ఎమ్మెల్యే రాజాసింగ్



**టీ మీడియా, మార్చి 22, హైదరాబాద్ బ్యూరో :**
సొంత పార్టీ నేతలపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి త్వరలోనే బీజేపీ కొత్త అధ్యక్షుడు వస్తున్నట్లు చెప్పారు. కొత్త ప్రెసిడెంట్?ను ఎన్నుకునేది రాష్ట్ర కమిటీనా, జాతీయ నాయకత్వమా? అని ప్రశ్నించారు.

**రబ్బర్ స్టాంప్ వ్యాఖ్యలు**
తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిని రాష్ట్ర కమిటీ నిర్ణయిస్తే కొత్త అధ్యక్షుడు రబ్బర్ స్టాంప్‌గానే ఉంటారని రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొత్త అధ్యక్షుడిని జాతీయ కమిటీ నిర్ణయిస్తే బాగుంటుందని, గతంలో మనం చూసిన అధ్యక్షుడు గ్రూప్ తయారుచేసుకొని పార్టీకి నష్టం చేశారని అన్నారు. బీజేపీ సీనియర్ నాయకులను, జైలుకెళ్లిన కార్యకర్తలని గతంలో పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా వచ్చే అధ్యక్షుడు అదే గ్రూపిజం చేస్తే పార్టీకి నష్టమని, ప్రస్తుతం పార్టీలో మంచి నాయకుల చేతులు కట్టి పడేశారని పేర్కొన్నారు.

**తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం వస్తుంది :** సీనియర్ నాయకులకు స్వేచ్ఛ ఇస్తే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని రాజాసింగ్ తెలిపారు. పార్టీ కొత్త అధ్యక్షుడు సీఎంతో రహస్య భేటీలు నిర్వహించవద్దని, సీనియర్ నేతలు, కార్యకర్తల మనసులో మాట బయటపెడుతున్నాని అన్నారు. ఇలాంటివి పార్టీ నేతలకు చెప్పాలే తప్ప మీడియాకు చెప్పవద్దని కొందరు చెబుతున్నట్లు తెలిపారు. పార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్లినా వినకపోవడం వల్లే ప్రజల ముందు పెడుతున్నట్లు చెప్పారు. సీనియర్ నాయకులను బీజేపీ గుర్తించట్లేదని, నామినేటెడ్ పోస్టులను సీనియర్ నేతలకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**పాత సామాను వెళ్లిపోవాల్సిందే :** రాజాసింగ్ కొంత కాలం నుంచి వివాదస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలంటే పార్టీలోని పాత సామాను(కొందరు నాయకులు) బయటకు వెళ్లాలని గతంలో వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్? రెడ్డితో రహస్య సమావేశాలు పెట్టుకునే నేతలతో కమలం పార్టీ అధికారంలోకి రాదని, అలాంటి నాయకులకు విశ్రాంతి కల్పిస్తేనే ప్రయోజనం ఉంటుందని అభిప్రాయపడ్డారు. హోలీ పండుగ రోజు పోలీసులు రాజాసింగ్‌కు నోటీసులు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువులు పండగలు జరుపుకోవడానికి ప్రభుత్వం, పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి 9వ నిజాంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

# వినోద్ కుమార్ శుక్లాకు జ్ఞానపీఠ్ అవార్డ్

**టీ మీడియా, మార్చి 22, ఢిల్లీ :**
ప్రముఖ హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లా జ్ఞానపీఠ్ పురస్కారానికి ఎంపికయ్యారు. 2024 ఏడాదికి సంబంధించి జ్ఞానపీఠ్ ఎంపిక కమిటీ శనివారం ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది.భారతీయ సాహిత్యానికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా 'జ్ఞానపీఠ్ అవార్డు'ను అందజేస్తారు. 1944లో ఏర్పాటైన ఈ పురస్కారాన్ని.. దేశంలోనే అత్యున్నత సాహిత్య గౌరవంగా పరిగణిస్తారు. శుక్లా ఈ అవార్డుకు ఎంపికైన 12వ హిందీ రచయిత. ఈ పురస్కారం కింద రూ.11 లక్షల నగదు, సరస్వతి కాంస్య విగ్రహాన్ని అందజేస్తారు.హిందీ సాహిత్యం, విలక్షణమైన రచనా శైలికి ఆయన చేసిన అద్భుతమైన కృషికిగానూ ఈ అవార్డు వరించింది. 1999లో ఆయన సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచి ఈ అత్యున్నత సాహిత్య పురస్కారాన్ని అందుకున్న మొదటి రచయిత శుక్లానే కావడం విశేషం.



# మానవత్వాన్ని చాటిన సిఐ గడ్డం మల్లేష్

**టీ మీడియా, మార్చి 22, మేడ్చల్:**
సైబరాబాద్ కమిషనరేట్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు రోజుల క్రితం సహర్ష్ వయసు 8 సంవత్సరాలు సైకిల్ పోయిందని ఫిర్యాదు చేయగా ఆ సైకిల్ ను వెతికి అప్పగించే ప్రయత్నంలో ఆ సైకిల్ పూర్తిగా డ్యామేజ్ అయిందని తెలుసుకొని ఆ బాలుడికి దాతల ద్వారా కొత్త సైకిల్ కొని ఆ బాలుడికి అందించిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గడ్డం మల్లేష్ ఈ సందర్భంగా బాలుడు సంతోషంతో జీడిమెట్ల పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.






# నీటిని అదా చెయ్యండి

- ఎస్‌పి ఆర్ ట్రస్ట్ ఫౌండర్

**టీ మీడియా, మార్చి 22, మేడ్చల్ :**
ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని గాజులరామారం డివిజన్ చిత్తరమ్మ దేవి నగర్ లో ఎస్పిఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో 10 ఇంకుడు గుంతలకు స్థానికులతో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ నీటిని పొదుపు చేయకపోవడంతో పెరిగిన జనాభా కు సరిపడ నీరు అందక ఇప్పటికే జనం అల్లాడుతున్నారని తెలిపారు. భవిష్యత్తులో నీటి ఎద్దడి రావద్దు అంటే ప్రతి ఒక్కరూ విధిగా తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూమిలోకి వెళ్లే విధంగా బాధ్యత తీసుకోవాలన్నారు. ఇప్పటికే కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లో జగద్గిరిగుట్ట, సూరారం, గండి మైసమ్మ, నిజాంపేట్ ప్రాంతాలలో 1200 ఫీట్ల మేరా బోర్ వేసిన నీటి జాడలేదని ఆందోళన వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే సహకారంతో సమస్యలను పరిష్కరిస్తాం

**టీ మీడియా, మార్చి 22, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణం ఎస్సీ వాడ 21వ వార్డుకు చెందిన కల్మూరి నరసింహా కి కొన్ని రోజుల క్రితం కిందపడి కాలు విరగడం జరిగింది . విషయం తెలుసుకున్న 21వ వార్డు నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, వార్డు మహిళా అధ్యక్షురాలు గంధం చిట్టెమ్మ ,వార్డుకు చెందిన వనపర్తి జిల్లా ఎస్సీ విజిలెన్స్ నెంబర్ గంధం నాగరాజు, కొమ్ముటిల్లు, గంధం రవి శ్రీ , ఈరపోగు అంజి, గంధం అన్నపూర్ణ అందరూ కలిసి కల్మూరి నరసింహ ఇంటి దగ్గరికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య క్షేమాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది. వారు త్వరగా కోలుకోవాలని వారికి అండగా ఉంటామని మనోధైర్యం ఇవ్వడం జరిగింది.



# మంగల్ తండా సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి

- నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరిన మాజీ సర్పంచ్ భర్త వీరన్న



**టీ మీడియా, మార్చి 22,సింగరేణి(కారేపల్లి):**
మంగళ్ తండాలోని పలు సమస్యలపై వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ను మాజీ సర్పంచ్ భర్త పిల్లలమర్రి వీరన్న శనివారం వినతి పత్రాన్ని అందించారు. మాదారం మైన్స్ క్వారీ నుంచి వచ్చే నీటిని మంగళ్ తండా చెరువుకి మళ్ళిస్తే రైతుల పొలాలకు నీరు అందుతుందని వినతిపత్రంలో కోరారు. సుమారు 50 కుటుంబాల రైతులు ఆ నీటితో పంటలను పండిస్తారని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో పలు వీధులలో సిసి రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. పంటలకు కావాల్సిన నీటి విషయమై మాదారం మైన్స్ అధికారులతో మాట్లాడుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వీరన్న తెలిపారు. గ్రామంలోని సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకష్ తో కలిసి వీరన్న అందించారు.

# లిఫ్ట్ చట్టం కాదు చుట్టం

(మొదటిపేజీ తరువాయి..)
ఇన్‌స్పెక్టర్‌లతో కలిసి, డిఫాల్టర్లపై చర్య తీసుకోవడానికి బాధ్యత వహిస్తారు. బాంబే లిఫ్ట్స్ చట్టం, 1939లో ఒక పెనాల్టీ నిబంధన కూడా ఉంది, ఇది చట్టం లేదా దాని కింద రూపొందించిన నియమాలను ఉల్లంఘించినందుకు రూ. 500 జరిమానాను విధిస్తుంది, అలాగే ఉల్లంఘన కొనసాగిన మొదటి రోజు నుండి రోజుకు 50 రూపాయలు జరిమాన వేస్తారు.

**తెలంగాణ లో ప్రత్యేక నిబంధనలు**
భారతీయ ప్రమాణాలు కు లోబడి తెలంగాణ లో కొన్ని నియమనిబదనాలుఉన్నాయి.మున్సిపల్,ఫైర్,పోలీస్ తదితర శాఖల తో కలిపి ఒక కమిటీ ఉంది.ఈ కమిటీ ఆకస్మిక తనిఖీలు ద్వారా లిఫ్ట్ ల భద్రత పరిశి లించాలి.కీలక అవసరాలు భద్రతా చర్యలు,బ్రేకింగ్ సిస్టమ్ విద్యుత్ వైఫల్యం లేదా నియంత్రణ సర్క్యూట్ సరఫరా కోల్పోయినప్పుడు లిఫ్ట్‌లు స్వయంచాలకంగా పనిచేసే బ్రేకింగ్ వ్యవస్థను కలిగి ఉండాలి. టెర్మినల్ స్టాపింగ్లిమిట్ స్విచ్‌లు లిఫ్ట్‌లలో కారును నిర్దిష్ట పరిమితుల్లోస్వయంచాలకంగా ఆపడానికి ఎగువ మరియు దిగువ టెర్మినల్ పరిమితి స్విచ్‌లు ఉండాలి.

**అత్యవసర స్టాప్ పరికరాలు**
లిఫ్ట్‌లుపడిపోకుండానిరోధించడానికి అత్యవసరప రికరాలను కలిగి ఉండాలి, వాటిలో స్లాక్ రోప్ భద్రత, వేగనియంత్రణ కూడా ఉండాలి.

**ఓవర్‌లోడ్ నివారణ**
ఓవర్‌లోడ్ అయినప్పుడు పనిచేయకుండానిరోధించడానికి లిఫ్ట్‌లలో ఓవర్‌లోడ్ నివారణ పరికరాలు ఉండాలి. లిఫ్ట్‌లు సజావుగాసురక్షితంగా పనిచేయడానికి గైడ్ పట్టాలు కలిగి ఉండాలి. అగ్ని భద్రత: లిఫ్ట్‌లను అగ్ని భద్రతను దృష్టిలో ఉంచుకుని రూపొందించి, ఇన్‌స్టాల్ చేయాలి, షాఫ్ట్‌లు మరియు తలుపులకు సరైన అగ్ని నిరోధక రేటింగ్‌లతో సహా.
యాక్సెసిబిలిటీ: లిఫ్ట్‌లు వికలాంగులతో సహా అందరికీ అందుబాటులో ఉండాలి.
తెలంగాణ అగ్నిమాపక శాఖ:
తెలంగాణ అగ్నిమాపక సేవా విభాగం అగ్నిమాపక భద్రతను నిర్ధారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది, లిఫ్ట్‌ల తనిఖీ మరియు ధృవీకరణతో సహా.
మీరు వారి వెబ్‌సైట్‌లో అగ్ని భద్రతా నిబంధనలు మరియు మార్గదర్శకాల గురించి సమాచారాన్ని కనుగొనవచ్చు.

**జీ ఓ నంబర్ 162 ప్రకారం**
లిఫ్ట్‌లకు సంబంధించిన వాటితో సహా భవనాలకు అగ్ని భద్రతా అవసరాలను వివరిస్తుంది. అనుమతులు మరియు లైసెన్సులు పొందడం:నిర్మాణ అనుమతి: కొత్త లిఫ్ట్ లేదా ఎస్కలేటర్ నిర్మించడానికి అనుమతిని సంబంధిత అసిస్టెంట్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ లేదా డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్) మంజూరు చేస్తారు.

**నో-అభ్యంతర సర్టిఫికేట్**
భవన నిర్మాణదారులు భవనం ఆక్రమించే ముందు తనిఖీ చేసి ఎన్ ఓ సీ జారీ కోసం డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్‌కు తెలియజేయాలి.

**ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీలో**
భవనం నివాసానికి అనుకూలంగా ఉందని ధృవీకరిస్తూ అధికారం నుండి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ చేయబడే వరకు ఏ భవనాన్ని ఆక్రమించకూడదు. సంబంధిత చట్టాలునిబంధనలుతెలంగాణ ప్రజా భద్రత (కొలతలు) 2013 చట్టం ప్రజా భద్రతా చర్యలతో వ్యవహరిస్తుంది, ఇందులో లిఫ్ట్‌లకు సంబంధించిన నిబంధనలు ఉండవచ్చు.తెలంగాణ మున్సిపల్ కార్పొరేషన్ల చట్టం, 1994,ఈ చట్టం లిఫ్ట్‌లు కూడా సహా సంస్థల నిర్మాణం నిర్వహణకు నిబంధనలను వివరిస్తుంది.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1955:
ఈ చట్టం లిఫ్ట్‌లు కూడా ఉండేలా నిర్మాణాలు మరియు నిర్వహణ సంస్థలను కూడా పరిగణిస్తుంది.

**లిఫ్ట్ భద్రత కోసం**
**రెగ్యులర్ నిర్వహణ:** లిఫ్ట్‌లు సురక్షితంగా పనిచేయడానికి వాటికి క్రమం తప్పకుండా నిర్వహణ తనిఖీ అవసరం.సరైన ఆపరేషన్ వినియోగదారులుసురక్షితమైన లిఫ్ట్ ఆపరేషన్ విధానాల గురించి తెలుసుకోవాలి.లిఫ్ట్ పాడైపోయినా లేదాఅత్యవసర పరిస్థితిలోనైనా భవనంయజమాని,బిల్డర్,సొసైటీ,కమ్యూనిటీ కమిటీలు నైతిక బాధ్యత గ ఉంది.(కమన్యూటీ,అపార్ట్ మేంట్,నివాస సొసైటీ ల అధికారాలు, విధులు మరో కదనంలో)

# నేను ఉపాధి కూలికెళ్తా

(మొదటిపేజీ తరువాయి..)
చుట్టూ కూరగాయలు, పండ్ల మొక్కలు పెంచేలా రూపకల్పన చేసినట్లు వివరించారు.

**నిర్మాణ పనులకు పవన్ భూమిపూజ**
నీటిని సంరక్షించుకోవడం చాలా ముఖ్యం. నీటిని నిల్వచేసుకోగలిగితే ఎలాంటి సమస్య ఉండదు. వర్షాలు రాగానే పంట కుంటలు నిండేలా ప్రణాళికలు చేశాం. 1.55 లక్షల పంట కుంటలు నిండితే మనకు ఇబ్బంది ఉండదు. వీటి చుట్టూ అరటి, నిమ్మ, దానిమ్మ వంటి మొక్కలు పెంచితే రైతులకు దీర్ఘకాలిక ఆదాయం ఉంటుంది. బాతులు, చేపల పెంపకానికి కూడా దోహదం చేస్తుంది. తద్వారా రైతులకు నీటి సమస్య తీరుతుంది, పంట దిగుబడి పెరుగుతుంది. రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు రావాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యం. నీటి నిల్వ అనేది భవిష్యత్?కు బంగారు బాట' అని పవన్ తెలిపారు
జాతీయ ఉపాధి హామీని రాజకీయ కూలీల ఉపాధిగా మార్చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం చాలా గొప్ప పథకం. ఉపాధి లేని వారికి జాతీయ ఉపాధి హామీ పథకం ఉపాధి కల్పిస్తోంది. నాకు ఉపాధి అవసరమైనప్పుడు నేను కూడా నరేగా ద్వారా పనిచేస్తా. రాయలసీమ నేలలో నీటిని నిల్వ చేసుకునే అవకాశం లేదు. రాష్ట్రంలో 1.55 లక్షల పంట కుంటలు మేలోగా పూర్తికావాలి. ఈ పంట కుంటల్లో ఒక టీఎంసీ నీటిని నిల్వ చేసుకోవచ్చు. నరేగా గ్రామీణ ప్రాంత ప్రజల జీవితాలను మారుస్తోంది. ఉపాధి హామీ పథకం బకాయిలు త్వరలో విడుదలవుతాయి.' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.
కర్నూలు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరుపై చర్చిస్తానని పవన్ వివరించారు. తన జీవితంలో ఎప్పుడూ కులం, మతం పాటించలేదని చెప్పారు. సనాతన ధర్మాన్ని పాటిస్తానని అన్ని మతాలను గౌరవిస్తానని తెలిపారు. బుడగ జంగాలకు న్యాయం చేస్తామన్నారు. కొణిదెల గ్రామానికి రూ.50 లక్షల పనులను తన సొంత ట్రస్టు నిధులతో చేస్తామని వెల్లడించారు. ప్రతి జిల్లాలో పర్యటిస్తానని క్యాంపు ఏర్పాటు చేసుకుని సమస్యలు పరిష్కరిస్తానని పవన్ అన్నారు.

# రోడ్డు అంటే ఇలా ఉండాలని చూపిస్తాం

(మొదటిపేజీ తరువాయి..)
నిర్మించామన్నారు. ప్రస్తుతం హ్యామ్ రోడ్ల నిర్మాణంపై ఆలోచన చేస్తున్నామన్నారు. హ్యామ్ మోడల్ ను 2016 ఎన్‌హెచ్ఏఐ ప్రారంభించిందన్నారు. దీన్ని ఎనిమిది రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 2 ఫేజులు పూర్తయి, 3వ ఫేజ్ నడుస్తుందన్నారు. కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఒడిశా, ఉత్తర్ ప్రదేశ్, కేరళ కూడా హ్యామ్ ను అమలు చేస్తుందని తెలిపారు.

**గత ప్రభుత్వ లోన్ కూడా తామే కడుతున్నాం**
బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జీహెచ్ఎంసీలో రోడ్లు నిర్మించేందుకు సేమ్ హెచ్ఏఎం మోడల్ లాంటి సీఆర్‌టంపీ (కాంప్రహెన్సివ్ రోడ్ మేనేజ్ మెంట్ ప్రోగ్రం) లో రోడ్లను నిర్మించారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం రూ. 8,112 కోట్లతో 10 ఏండ్లలో 6668 కిలోమీటర్ల రోడ్లను మాత్రమే రిపేర్లు చేపట్టగలిగిందన్నారు. దీని కోసం 3945 కోట్లు (స్టేట్ బడ్జెట్ లో) ం 4167 కోట్ల రూపాయలు ఆర్‌డీసీ ద్వారా లోన్ తీసుకొని రోడ్లను నిర్మించారు. ఆ లోన్ కూడా తమ ప్రభుత్వమే కడుతుందని చెప్పారు. తాము రూపాయి లోన్ తీసుకోకుండా రోడ్లను నిర్మిస్తున్నామని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే నాలుగు వేల కోట్ల రూపాయల మంజూరీ లు ఇవ్వడం జరిగింది

# అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన సూపర్వైజర్ బిటి.రాణి

**టీ మీడియా, మార్చి 22, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణం ఎస్సీ వాడ 21వ వార్డు అంగన్ వాడీ సెంటర్ ను విజిట్ చేసిన సూపర్వైజర్ బిటి రాణి ,ఎఎన్ఎం అరుణకుమారి, ఆశ నిర్మల అంగన్ వాడీ టీచర్ లక్ష్మి . ప్రతినెల 4 వ శనివారం రోజు విహెచ్ఎన్డి అంగన్ వాడీ సెంటర్ లో టీకాలు వేయడం జరుగుతుంది. 0-5 ఇయర్స్ చిన్న పిల్లలకు ఇంజక్షన్ వేయడం జరుగుతుంది. గర్భిణీ స్త్రీలకు టీకా వేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు ద్యారపోగు వెంకటేష్, గంధం చిట్టెమ్మ, కొమ్ము టిల్లు, గంధం అన్నపూర్ణ , ఈరపోగు అంజి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ కుటుంబాన్నిఎమ్మెల్యే పరామర్శ

**టీ మీడియా, మార్చి 22, మేడ్చల్:**
నాగారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కీ:శే బదునపురం శ్రీనివాస్ అకాలమృతి చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించిన చామకూర మల్లారెడ్డిమాజీ మంత్రివర్యులుమేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులువారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూన్నను అన్నారు.

